COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 30 నవంబర్, 2020.

**పట్టణ ప్రజలపై పన్నుల భారాలను పెంచే మున్సిపల్ చట్ట సవరణలకు నిరసనగా**

## డిసెంబర్ 2వ తేదీన నిరసన కార్యక్రమాలు

ఐదు రోజులపాటు జరగనున్న శాసన సభ, శాసన మండలి సమావేశాలలో ఆస్తి పన్నులు ఆస్తి విలువ ఆధారంగా విధించడానికి, పౌర సేవలపై యూజర్ చార్జీల వసూలుకు అవకాశం కల్పించే రీతిలో మున్సిపల్ చట్టాలను సవరిస్తూ ఇప్పటికే జారీచేసిన ఆర్డినెన్స్‌కు చట్టరూపం ఇవ్వటానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

ఆస్తి విలువ ఆధారంగా పన్నులు విధిస్తే భారీగా ఇంటి పన్నులు పెరుగుతాయి. ఈ చట్ట సవరణ వలన చెత్త పైన, ఇతర పౌర సదుపాయాలపైన యూజర్ చార్జీల పేరుతో నిర్వహణ ఖర్చులు మొత్తం ప్రజల నుండి రాబట్టడానికి ఆస్కారం కలుగుతుంది.

కరోనా, ఆర్థిక మాంద్యం నేపథ్యంలో ప్రస్తుత పన్నులు చెల్లించడమే కష్టంగా మారిన ఈ స్థితిలో పన్నులలో రాయితీలు ఇవ్వాల్సి ఉండగా పన్నుల భారాన్ని పెంచే ప్రయత్నాలు చేయటం శోచనీయం. రాష్ట్ర ప్రభుత్వం పున:పరిశీలనచేసి మున్సిపల్ చట్ట సవరణల ఆర్డినెన్సును ఇప్పటికైనా శాసనసభలో ఉపసంహరించాలి. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శక సూత్రాలు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై భారాలు మోపడం గర్హనీయం.

మున్సిపల్ చట్టాలను సవరించి భారాలు మోపే చట్ట సవరణలకు నిరసనగా, చట్ట సవరణలను ఉపసంహరించాలని కోరుతూ డిసెంబర్ 2వ తేదీన అన్ని పట్టణాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ పిలుపునిస్తోంది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి